క్లుప్తంగా

నృత్య ప్రదర్శనలో ప్రతిభ



డోర్నకల్: హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియంలో ఇటీవల శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ ఇండియా ఇన్‌స్పిరేషన్ అవార్డ్స్–2025 కార్యక్రమంలో డోర్నకల్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని షేక్ జాస్మిన్, 8వ తరగతి విద్యార్థిని కె.ఉజ్వల అద్భుతమైన నృత్యం చేసి ఆకట్టుకున్నారు. సినీ నటి కవిత, శారద సొసైటీ చైర్మన్ పట్నం కమల మనహోర్ చిన్నారులతోపాటు ట్రెయినీ టీచర్ జొన్నకూటి కమలను ఘనంగా సన్మానించారు. మంగళవారం జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం బండి నర్సింహారావుతోపాటు ఉపాధ్యాయులు వీరిని సన్మానించారు.

లబ్ధిదారుల అకౌంట్‌లో డబ్బులు జమ చేయాలి

కేసముద్రం: భవన, ఇతర నిర్మాణ కార్మికులకు మ్యారేజ్, డెలివరీ, డెత్ క్లెయిమ్‌లు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల అకౌంట్‌లో వెంటనే డబ్బులను జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ బోర్డు నుంచి 8నెలలుగా లబ్ధిదారులకు డబ్బులు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లోజు రామ్మోహనాచారి, దారావత్ రమేష్, వేల్పుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా లింగయ్య



డోర్నకల్: యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మీగడ లింగయ్యయాదవ్‌ను నియమిస్తున్నట్లు తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ ప్రకటించారు.

అధికారుల విఫలం

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డు సభల్లో ఏర్పాట్ల విషయంలో అధికారులు పూర్తిగా విఫలయ్యారు. 21వ వార్డుకు సంబంధించిన వార్డు సభను వెంకటేశ్వర్ల బజార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారు. కాగా స్పెషల్ ఆఫీసర్ టీపీఎస్ ప్రవీణ్ వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, బిల్ కలెక్టర్ నాగేశ్వర్‌రావుతోపాటు సిబ్బంది సకాలంలో హాజరయ్యారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వార్డు సభ ఉండగా ఉదయం 10గంటల వరకు కనీసం టెంట్ కూడా ఏర్పాటు చేయలేదు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

తొర్రూరు: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వరంగల్ నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, ప్రతినిధులు బాలాజీ, నరేష్, భిక్షపతి, ప్రవీణ్, మహేష్, పవన్ పాల్గొన్నారు.

గూడూరు సీఐగా సూర్యప్రకాశ్



గూడూరు: గూడూరు సీఐగా మంగళవారం జి.సూర్యప్రకాశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కోట బాబూరావు హైదరాబాద్ ఐజీ కార్యాలయం బదిలీ అయ్యారు.

ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్ట్ సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్: ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌ను ఇటీవల నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజేహెచ్143 అర్బన్ కమిటీ నాయకులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్, అర్బన్ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల కిరణ్ కుమార్, అమ్మటి వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

పెద్దవంగర: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో మంగళవారం బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనను మెచ్చి ప్రజలు మూడు పర్యాయాలు అధికారం కట్టబెట్టారన్నారు. రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బమ్మెరబోయిన సుధాకర్, నాయకులు సురేష్, రాంబాబు, జలగం ఆనంద్, శంకర్, శ్యామ్ పాల్గొన్నారు.

పథకాల అమలు నిరంతర ప్రక్రియ

- ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాంచంద్రునాయక్, కోరం కనకయ్య

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేలా ప్రభుత్వ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాంచంద్రునాయక్, కోరం కనకయ్య పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని, ప్రజలు ఎవరు కూడా అధైర్య పడొద్దని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అన్నారు. పలుచోట్ల సంక్షేమ పథకాల జాబితాలో అనర్హుల పేర్లు వచ్చాయని లబ్ధిదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు.

– సాక్షి నెట్‌వర్క్



మరిపెడ రూరల్: జండాల్‌తండా గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



మహబూబాబాద్ రూరల్: గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్



గార్ల: కొత్తపోచారం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



మహబూబాబాద్: దరఖాస్తులను స్వీకరిస్తున్న చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



గూడూరు: పొనుగోడు గ్రామసభలో..



మహబూబాబాద్ అర్బన్: 13వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్



పెద్దవంగర: బొమ్మకల్లు గ్రామసభలో పాల్గొన్న డీసీఓ వెంకటేశ్వర్లు



డోర్నకల్: రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటున్న స్థానికులు



తొర్రూరు రూరల్: గుర్తూరు సభలో అధికారులతో వాదనకు దిగిన లబ్ధిదారులు



నెల్లికుదురు: గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజు

జోరుగా కలప అక్రమ రవాణా

- ఇష్టారాజ్యంగా ట్రాక్టర్లలో తరలింపు
- పట్టించుకోని అధికారులు



కౌసల్యదేవిపల్లి నుంచి అక్రమంగా ట్రాక్టర్‌లో తరలిస్తున్న కలప (ఫైల్)

నర్సింహులపేట: మండలంలోని వివిధ గ్రామాల నుంచి యథేచ్ఛగా అక్రమంగా కలపను ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. మండలంలోని నర్సింహులపేట, పడమటిగూడెం, గ్యామాతండా, బస్తారాంతండా, కౌసల్యదేవిపలల్లి, జయపురం, కొమ్ములవంచ, బొజ్జన్నపేట, తండాలా శివారుల్లో చెట్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా కర్రను నరికి ట్రాక్టర్లలో లోడు చేసి ఇటుక బట్టీలకు, బొగ్గుకు రవాణా చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో మండల కేంద్రం నుంచి ప్రతి రోజు ట్రాక్టర్లలో కర్ర తరలిపోతుంది. వేప, నర్లేంగా, మొదుగు, తుమ్మ, చింత తదితర చెట్లను రైతుల భూముల వద్ద, ఇళ్ల వద్ద ఉన్న వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమార్కులు ఎక్కువ ధరకు అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారు. చెట్లను నరకవద్దని ప్రభుత్వం ప్రచారం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో మండలంలో జోరుగా చెట్లను నరికి తరలిస్తున్నారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. మధ్యాహ్నం గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి రాత్రి వాహనాల్లో తరలిస్తున్నారు. దంతాలపల్లి మండలానికి చెందిన వ్యక్తులు కర్ర వ్యాపారులుగా మారి జోరుగా అక్రమ రవాణా చేస్తున్నా ఏ అధికారి పట్టించుకోవడం లేదని, మామూళ్ల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని, అటవీశాఖ అధికారుల తనిఖీలు కన్పించడంలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి మండలం నుంచి ప్రతి రోజు నడుస్తున్న అక్రమ కర్ర రవాణాను నియంత్రించాలని యువజన సంఘాలు కోరుతున్నారు.

వైద్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



ఆస్పత్రి తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

దంతాలపల్లి: వైద్యులు, వైద్య సిబ్బంది ఎవరైనా వైద్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే, విప్ రాంచంద్రునాయక్ అన్నారు. మండల కేంద్రంలోగల ప్రభుత్వ వైద్యశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ప్రతి గదిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రిలో పరికరాలను గదుల్లో సర్దుబాటు చేసుకోవాలని, ఆస్పత్రిలో ఓ గదిని 108 సిబ్బందికి కేటాయించాలని సూచించారు. గదులు సర్దుబాటు కాకపోతే తమ దృష్టికి తీసుకు వస్తే సీఎంతో మాట్లాడి గది నిర్మాణం కోసం కృషి చేస్తానని జిల్లా వైద్యశాఖ అధికారి మురళీధర్‌కు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు రాజేశ్వర్, ఎంపీడీఓ వివేక్‌రామ్, ఏఓ వాహిని, మండల ప్రత్యేకాధికారి వీరన్న, వైద్యులు చైతన్య, కవిత, డీటీ శ్రీలత, ఆర్ఐ నజీముద్దీన్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 118 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ఐ కృష్ణప్రసాద్, మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, అల్లం నాగేశ్వరరావు, నాయకులు ఖలీల్, సురేందర్, రమేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామం ప్రారంభం

మహబూబాబాద్: రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పరిధిలోని శనిగపురం గ్రామంలో వైకుంఠధామంను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రవీందర్‌రావు ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, కౌన్సిలర్ హరిసింగ్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల కొరతతో రైతుల ఇబ్బందులు

డోర్నకల్: ఎరువుల కొరతతో రైతులు ఎదర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ కోరారు. గొల్లచర్ల సమీపంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ఎరువుల పంపిణీ గురించి సిబ్బందిని ఆరా తీసిన శ్రీనివాస్‌యాదవ్ ఎరువుల కొరతపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో నాయకులు మేకపోతుల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాయల వెంకట్‌బాబు, మాదా శ్రీనివాస్, ఆంగోత్ వెంకన్న, గొర్ల సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

‘ఆశ’లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి



పాదయాత్ర నిర్వహిస్తున్న నాయకులు, ఆశకార్యకర్తలు

మహబూబాబాద్/కురవి: ఆశకార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ప్రకటించేంత వరకు పోరాటం చేస్తామని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆశ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ ఆశవర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రం నుంచి కలెక్టరేట్ వరకు 10కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మల్లయ్య, నాగన్న, సుజిత, కాశేశ్వరి, నిర్మల, రమ, సుల్తానా, హేమలత, కరుణ పాల్గొన్నారు.

గ్రామసభల పేరిట ప్రభుత్వ వంచన



మాట్లాడుతున్న నాయకులు

తొర్రూరు: సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్న గ్రామసభలతో రాష్ట్ర ప్రభుత్వం వంచిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సీతారాములు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో గ్రామసభలు జరుగుతున్నాయని, వారు చెప్పిన జాబితానే అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, నాయకులు రామిని శ్రీనివాస్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్, ఎన్నమనేని శ్రీనివాసరావు, ఎస్కె అంకూస్, ప్రమోద్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న శైలజ

తొర్రూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం ఎరుకల సంఘం మహిళా విభాగం సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు మాదగాని అనూష అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శైలజ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా చేపడుతున్న న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణ పోరాటానికి తెలంగాణ ఎరుకల సంఘం మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే ‘లక్ష డప్పులు–వేల గొంతులు’ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు నడిగడ్డ నాగమణి, బుచ్చమ్మ, యాకమ్మ, ప్రియ, గీత పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

డీపీఓకు వినతి

గార్ల: ఉపాధిహామీ జాబ్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మండలం లోని కోట్యానాయక్‌తండాలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలో ఆయన డీపీఓ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

పిల్లలను బడికి పంపించాలి

గూడూరు: బడీడు పిల్లలను బడికి పంపించి వారిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలని సీఆర్‌పీ శోభన్‌రెడ్డి, ఉపాధ్యాయుడు ఆదినారాయణ అన్నారు. మండలంలోని దామరవంచ సమీప లక్ష్మీతండాలో మంగళవారం ఎంఈఓ రవికుమార్ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

నెహ్రూసెంటర్: మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్‌శాఖ ఏఈకి వినతిపత్రాన్ని అందజేశారు.

మహాసభలను జయప్రదం చేయండి

బయ్యారం: ఈనెల 25నుంచి 28 వరకు సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా నాయకులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సభల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, మోహన్, పెంటయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మహబూబాబాద్: మానుకోట మండలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో ఉన్న వివాదంలో ఉన్న భూమి విషయంలో సర్వే చేసి తగు చర్యలు తీసుకోవాలని ఐలయ్య, నరేష్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు.

అల్పాహారం ప్రారంభం

తొర్రూరు రూరల్: మండలంలోని మాటేడు జిల్లా పరిషత్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు గాదె మణి, మన్‌మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో నెల రోజులపాటు అందించనున్న అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ సేవా తరుణి లక్ష్మమని సేవా తరుణి చాటర్ ప్రెసిడెంట్ శారద, సీడబ్ల్యూసీ చైర్మన్ నాగవాణి పాల్గొన్నారు.

హరగోపాల్, లక్ష్మణ్ అరెస్ట్ దుర్మార్గం

బయ్యారం: హక్కుల సంఘం నేతలు హరగోపాల్, లక్ష్మణ్‌ను పోలీసులు అరెస్ట్ చేయటం దుర్మార్గమని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బాణోత్ దేవేందర్ అన్నారు. మంగళవారం బయ్యారంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

స్వయం పాలన దినోత్సవం

కురవి: మండలంలోని బలపాల గ్రామంలోని



ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం తేలుకుంట్ల సునీత, తాడూరి మమత, వేల్పుల జ్యోతి, తేజావత్ రామారావు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

మహబూబాబాద్: పీఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో సీఎం, పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఫ్లెక్సీ క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు రఘురెడ్డి మాట్లాడుతూ.. స్పౌజ్ బదిలీలు చేసినందుకు క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు శార్వరి, కృష్ణ, శ్రీలత, సాయికృష్ణ పాల్గొన్నారు.

ఉత్సవాలను జయప్రదం చేయాలి

కురవి: ఈనెల 25న జిల్లా కేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. మంగళవారం కురవి సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు నాగేశ్వర్‌రావు, మండలాల కార్యదర్శులు కరణం రాజన్న, బాలకృష్ణ పాల్గొన్నారు.

పేదల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలి



మహబూబాబాద్: జీఓ 58 ప్రకారం సర్వే చేసిన పేదల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, ఇంటి నంబర్లు కేటాయించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మానుకోట డివిజన్ కార్యదర్శి హాలావత్ లింగన్న డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బట్టు చైతన్య, పాపయ్య, యాకయ్య, రజిత, కృష్ణ పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

డోర్నకల్: మైనర్ షాప్‌లో పనికి పెట్టుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ బి.రాజేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గొల్లచర్ల క్రాస్ రోడ్డు వద్ద మెకానిక్ షాప్ నిర్వహిస్తున్న బాష్పంగు సాగర్ బాలుడితో తన దుకాణంలో పని చేయిస్తున్నట్లు గుర్తించి చైల్డ్‌లైన్ ప్రతినిధులు తమకు ఫిర్యాదు చేయడంతో సాగర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాలుడిని చైల్డ్ లైన్ ప్రతినిధులు మహబూబాబాద్‌లోని బాలల సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు సీఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రైల్వే స్టేషన్ 2వ నంబరు ప్లాట్‌ఫారంపై గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మార్చురీ గదిలో భద్రపరిచామని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ మంగళవారం తెలిపారు. మున్సిపాలిటీ జవాన్ ఇరుకుళ్ల శ్రీనివాస్ తన విధి నిర్వహణలో భాగంగా చెత్తను మున్సిపల్ ట్రాక్టరులో తీసివేయించాలని స్వీపర్లతో వెళ్లగా అక్కడ ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించిందంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడని తెలిపారు. వయస్సు 35నుంచి 40, పచ్చ షర్టు, యాచకుడిలా కనిపిస్తున్నాడని, ఎడమ చేయి మణికట్టు నుంచి కిందకు అరచేయి మొత్తం లేకుండా ఉన్నాడని తెలిపారు.

వెదురు సాగుతో ఉపయోగాలు



వెదురు తోటను సందర్శిస్తున్న డీహెచ్ఎస్ఓ మరియన్న

నర్సింహులపేట: వెదురు సాగుతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మండలంలోని కౌసల్యదేవిపల్లిలో మంగళవారం వెదురు సాగును పరిశీలించారు. మార్కెట్ డిమాండ్, మారుతున్న అవసరాలకు అనుగుణంగా వెదురు బొంగుల సాగు రైతులు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడుతుందని సూచించారు. ఎకరాకు లక్షల్లో సంపాదించవచ్చని అన్నారు. వెదురు సాగుకు ఎకరానికి రూ.10వేల ప్రభుత్వ రాయితీ సౌకర్యం ఉందన్నారు.

ప్రమాణస్వీకారం

మరిపెడ: మండల వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గం స్థానిక వాసవి క్లబ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు తల్లాడ చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి నగేష్, కోశాధికారిగా కటకం కిశోర్, ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, కిరణ్, వెంకటేశ్వర్లు, కనకశేఖర్, పురుషోత్తం, శ్రీనివాస్, నాగయ్య, ప్రసాద్, జాయింట్ ట్రెజరర్స్ సంతోష్‌కుమార్, దిలీప్, గణేష్, సంపత్, సుధాకర్, శ్రీనివాసరావు, నర్సింహరావు, రవికుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులుగా తల్లాడ స్వర్ణలత, ప్రధాన కార్యదర్శిగా హరిత, కోశాధికారిగా స్వాతి ప్రమాణ స్వీకారం చేశారు.

విద్యుత్ మోటార్ల తొలగింపు



కనెక్షన్ తొలగిస్తున్న విద్యుత్ అధికారులు

గార్ల: గార్ల పెద్దచెరువులో అక్రమంగా మోటార్లు పెట్టి నీటి చౌర్యానికి పాల్పడుతున్న రైతుల మోటార్లను మంగళవారం ఇరిగేషన్ ఏఈ వంశీ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. గార్ల పెద్దచెరువు శిఖం భూమి కబ్జాకు గురైందని తమ దృష్టికి వచ్చిందన్నారు. శిఖం భూమిని కబ్జా చేసిన రైతులు అట్టి భూమిలో యాసంగిలో వరిపంట సాగు చేయడమే కాకుండా, చెరువు నీటిని సైతం అక్రమంగా మోటార్లు పెట్టి చౌర్యానికి పాల్పడుతున్న రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.